# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 330 పేజీలు - 6 ఆదివారం 20 అక్టోబర్ 2024


## కోమటిరెడ్డి బూతులకు త్వరలోనే సమాధానం చెబుతాం : జగదీశ్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** మంత్రి కోమటిరెడ్డి బూతులకు త్వరలోనే సమాధానం చెబుతామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన, కేటీఆర్‌పై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగదీశ్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సబ్జెక్ట్‌పై కాకుండా మంత్రులు బూతులు మాట్లాడుతూ మీడియాకు వినోదం పంచుతున్నారని విమర్శించారు. స్పృహ లేకుండా మాట్లాడుతున్న కోమటిరెడ్డి మూసీ కాలుష్యానికి కారణం ఏవరో చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ద్రోహ ఫలితమే మూసీ కాలుష్య కాసారంలా తయారైందని.. మూసీ చుట్టూ కెమికల్ ఫ్యాక్టరీలు ఎవరి హయాంలో వచ్చాయో చర్చకు సిద్ధమన్నారు.



- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు

# దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిది

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక

వివరాలు 2లో



- మురకినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు
- ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి
- నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కెటిఆర్

## మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసే యత్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు.

వివరాలు 2లో



## కెటిఆర్..ఎక్కువగా అరవకు

- కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
- ఫోన్ ట్యాపింగ్‌లో మ్యా ఫిక్సింగా నిజామా కాదా?
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాం కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ

వివరాలు 2లో

## మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు
- చలో సెక్రెటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్ అరెస్టు..బిజెపి అఫీస్‌కు తరలింపు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

వివరాలు 2లో

## కెటిఆర్, హరీష్‌లు బుద్ధి వుంటే మాట్లాడుతున్నారా?

- లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద పడుతారా
- అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు చెబుతారా
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** బిఆర్ఎస్ వాళ్లు ఎన్నికల్లో ఓడిపోయాక వేరే దేశానికి వెళ్లి బతుకుతారనుకున్నసిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ఇలా వివిధ పథకాల పేర్లతో రూ.700000 కోట్లు దోచుకున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శనివారం మీడియాతో అన్నారు.

వివరాలు 2లో

## గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

- హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డిజిపి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు

వివరాలు 2లో



## జాతీయ మహిళా కమిషన్ చీఫ్‌గా విజయ కిషోర్ రహత్కర్



2లో

# దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిది

(మొదటి పేజీ తరువాయి)

ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ



పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్దారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

# మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదవారి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷–లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60–70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇం÷–లడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి గ్రాఫిక్స్ మాయాజాలానికి మోడిగా ఆగం కావొద్దన్నారు. మూసీలోని మురికి నీరు ఎస్టీపీలో ఎలా శుభ్రం అవుతుందో కేటీఆర్ చూపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ఎ÷–లాంట్ల ఏర్పాటును కేటీఆర్ చేపట్టారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. రూ.3800 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛమైన నీరు మూసీలోకి వదలాలని ఈ ఎస్టీపీలను నిర్మిస్తున్నామని తెలిపారు. మూసీపై 15 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని భావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని, ఎస్టిమేషన్ లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

## ప్రమాదాల్లో బలవుతున్న అమాయక ప్రజలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నిత్యం రహదారులు నెత్తురోడుతున్నాయి. దీనికితోడు ట్రాఫిక్ ఫ్రీగా నగరం లేకుండా పోయింది. రాంగ్ రూట్ డ్రైవింగ్ సాగుతోంది. ఇకపోతే వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి ఆపై ఆపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక మంది అమాయక ప్రజలు బలవుతున్న పరిస్థితి. ప్రమాద దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అవుతున్నాయి. అయినా వాహనదారుల్లో మార్పు రావడం లేదు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నా..పట్టించుకోవడం లేదు.

## అంబర్‌పేటలో వృద్ధ దంపతుల దారుణ హత్య

### - ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** అంబర్‌పేట సాయిబాబా నగర్ కాలనీలో వృద్ధ దంపతులు దారుణహత్యకు గురైన ఘటన కలకలం రేపింది. మూడంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటున్న వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. తలపై బాది, గొంతు కోసి కిరాతకంగా హతమార్చినట్టు పోలీసులు గుర్తించారు. దొంగతనానికి వచ్చిన దుండగులే దంపతులను హత్య చేసి ఉంటారని, మూడు రోజుల క్రితం ఘటన జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు.

## అది చిరుత కాదు..అడవి పిల్లి

### - మియాపూర్ చిరుత సంచారంపై వివరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19 :**మియాపూర్‌లో చిరుత పులి సంచారం అంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని తేలింది. స్థానిక మెట్రో స్టేషన్ వద్ద చిరుత సంచరిస్తోందని శుక్రవారం నుంచి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో శనివారం ఉదయం అటవీశాఖ అధికారులు మెట్రో స్టేషన్ సమీపంలోని నడిగడ్డ తండా వద్దకు చేరుకుని ఆ ప్రాంతమంతా పరిశీలించారు. పాదముద్రలు గుర్తించి... ఆ ప్రాంతంలో సంచరించింది అడవి పిల్లి అని నిర్ధరించారు. ఈ ప్రాంతంలో చిరుత ఆనవాళ్లు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని సూచించారు.


## నిజామాబాద్ జిల్లాలో దారుణం

### - మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం

**తొలి అక్షరం/నిజామాబాద్,అక్టోబర్ 19 :**నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబందించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

### - 42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 19:** బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు.టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.

## కెటిఆర్..ఎక్కువగా అరవకు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

## మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)



చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్లాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ÷నైల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ 1 పరీక్షలకు అడ్డంకులు తొలిపోయినట్లైంది.

## కెటిఆర్, హరీష్‌లు బుద్ది వుంటే మాట్లాడుతున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా "అరే పిచ్చి కెటిఆర్..మీ లాగా అమలు చేయలేని హామీలు మేము ఇవ్వలేదు. ఎంత కష్టమైనా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం" అన్నారు. "కెసిఆర్ కొడుకంటే అందరూ గుర్తుపడతారు, కానీ కెటిఆర్ అంటే ఆయను ఎవరూ గుర్తుపట్టరు" అని ఎద్దేవా చేశారు. అధికారం పోయినా కెటిఆర్ అహం తగ్గలేదన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు కెటిఆర్ రెచ్చగొడితే రెచ్చిపోరని, తమకంటూ స్వతహాగా పౌరుషం ఉందన్నారు.

## గ్రూప్ –1 మెయిన్స్ కోసం పటిష్ట బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## జాతీయ మహిళా కమిషన్ చీఫ్‌గా విజయ కిషోర్ రహత్కర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 19:** జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహత్కర్‌ను నరేంద్ర మోడీ ప్రభుత్వం శనివారం నియమించింది. " సెక్షన్ 3, ఎన్‌సిడబ్ల్యు చట్టం, 1990 ప్రకారం కేంద్ర ప్రభుత్వం జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహత్కర్ ని నామినేట్ చేసిందని తెలుపడానికి ఎన్‌సిడబ్ల్యు ఆనందిస్తోంది." అని మహిళా ప్యానెల్ ఎక్స్ పోస్ట్ లో పేర్కొంది.రహత్కర్ పదవీకాలం వెంటనే ప్రారంభమవుతుంది. ఈ ప్రకటన గెజిట్ ఆఫ్ ఇండియాలో ప్రచురించబడుతుంది. రహత్కర్ నియామకంతో పాటు ప్రభుత్వం ఎన్‌సిడబ్ల్యుకి కొత్త సభ్యులను కూడా నియమించింది. ఎన్‌సిడబ్ల్యు చీఫ్‌గా ఉన్న రేఖా శర్మ పదవీకాలం ఆగస్టు 6తో ముగియడంతో విజయ కిషోర్ రహత్కర్ ఆ స్థానంలోకి వచ్చారు. ఆమె పదవీ కాలం మూడేళ్లు లేక ఆమెకు 65 ఏళ్లు నిండే వరకు ఉంటుంది.

# పాలకుర్తిలో పోలీస్ స్టేషన్ ముందు టెన్షన్ వాతావరణం

**- బాధితుడికి న్యాయం జరగాలని బంధువుల గిరిజన సంఘం నాయకుల దర్నా**

**- బంధువులకు నచ్చదు ప్రయత్నంలో జనగం డిసిపి - రోడ్డు పైనే చితిపేరుస్తున్న బంధువులు - మృతుడి కుటుంబానికి మేఘాన్న చేయూత**



**తొలి అక్షరం/పాలకుర్తి, అక్టోబర్ 19:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. నిన్న శ్రీనివాస్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో గిరిజన సంఘ నేతలు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదురుగా పోలీసులు భారీగా మోహరించారు. బాధితులు ఆందోళన చేపట్టడంతో పాటు పోలీస్ స్టేషన్లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో కాసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది పోలీసులకు బంధువులకు తండావాసులు మధ్య చాలా సేపు తోపులాట జరిగింది. పోలీసులు బాధితులను అడ్డుకొని ఆపారు. సంఘటన స్థలానికి జనగం డిసిపి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు బంధువులకు రచయిత ప్రయత్నం చేశారు అయినా వినకుండా రోడ్డుపైనే చితి పేర్చడం ప్రారంభించిన బంధువులు. ఈ సంఘటన పోలీస్ స్టేషన్ ముందు మెయిన్ రోడ్డుపై జరగడం వల్ల రాదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది.

# రైతు వేదికలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ

**- ADA (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మరిపెడ డివిజన్ విజయ్ చంద్ర**





**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 19:** శనివారం రోజు దంతాలపల్లి మండలానికి ADA (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మరిపెడ డివిజన్ విజయ్ చంద్ర రావడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు ( సన్ ఫ్లవర్ మినీ కిట్స్) పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద (NFSM) పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని, నీటి లభ్యత ఉన్న రైతులు ఈ పంట పండించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా గున్నేపల్లి, కుమ్మరికుంట్ల, వేములపల్లి గ్రామ శివారులలోని వరి, పత్తి పంటలను సందర్శించడం జరిగింది.వరి పంటలో ప్రస్తుతం అధికంగా వస్తున్న బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణ చర్యల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగింది.వరి ప్రస్తుతం గింజలు ఏర్పడి పాలు పోసుకునే దశలో ఉన్నందున బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణకై (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్) ం వాలిడామైసిన్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి పి.వాహిని,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు గుమ్మడవెల్లి పర్వయ్య, వేల్పుల మల్లయ్య, కిషన్ నాయక్, దుబ్బాకుల వెంకన్న దుబ్బాక అవిలయ్య, సురేష్లు పాల్గొనడం జరిగింది.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో ఎన్నో లాభాలు


**- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి**



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 19:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ అందించే పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డిఅన్నారు. శనివారం ఆయన తొలి అక్షరంతో మాట్లాడుతూ. ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకొచ్చిందని, సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కాన్సెప్ట్ తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ప్రతి పేదవాడికి కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలు సోమిరెడ్డి వివరించారు. రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుబంధు, రైతు బీమా, లకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లయిన వారు, మరియు, మృతి చెందిన వారి, వివరాలు కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చు అని అన్నారు. గ్రామాల నుండి ఉపాధి కోసం పట్టణాలు హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకుని మెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది అన్నారు. ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని అయినా అన్నారు.

# భారీ నుంచి అతి భారీ వర్షం

**- చేతికి అందిన పంటపొలాలు నేలపాలు - పిడుగు పడి పాడి గేదె మృతి**





**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 19:**పెద్దవంగర మండల కేంద్రంలోని భారీ నుండి అతి భారీ వర్షం పడి చేతికి వచ్చిన పంటచేలు వరి పత్తి మిర్చి అన్ని నేలమట్టం అయిపోయినాయి రైతులు లబో దిబో అంటున్నా రైతులు ఏం చేయాలో తోచక పెట్టిన పెట్టుబడి రాక అర్థం కాక తలలు పట్టుకొని ఏడుస్తున్నారు పత్తి చేలు మాత్రం చేతికి రాకుండా తడిసి ముద్ద అయిపోయినాయి అకాల వర్షాల కారణంగా రైతులు చాలా నష్టపోవడం మండలంలో రైతులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ప్రభుత్వం రైతులకు వరి పత్తి మిర్చి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు పిడుగుపాటు పడి అన్నపురం వెంకటయ్య అనే రైతు తన పంట పొలాల దగ్గర గేదలను మేస్తూ ఉండగా ఒక్కసారిగా పిడుగు పడి గేద మృతి చెందడం వల్ల రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్కూల్ పిల్లలకి కాంగ్రెస్ నాయకుల చిరు సహాయం

**- సీతారాంపురం పాఠశాలలో విద్యార్థులకి ప్లేట్లు గ్లాసులు అందజేత**



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి రెండు మూడవ తరగతి విద్యార్థులకు మరిపెడ మండల సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక మంచి ఆలోచనతో స్కూల్లోని చిన్నపిల్లలకి మధ్యాహ్న భోజనం తినడానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని ఆలోచించి వారు ఉచితంగా పిల్లలకి ప్లేట్లు గ్లాసులు పంచిపెట్టారు వాటిని అందుకున్న చిన్నారులు చాలా ఆనందపడ్డారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు వారికి తోచినంత లో ప్లేట్లు గ్లాసులు అందజేయడం ఒక మంచి పరిణామం అన్నారు ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ మరెన్నో చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ షేక్ అఫ్జల్ గంగయ్య బయ్య లింగయ్య డాక్టర్ ముత్యం రాకేష్ లింగయ్య బల్లెం రవి యాకూబ్ పాషా సర్వర్ శ్రీను మల్సూర్ వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్ లింగాల మహేష్ గౌడ్ వెంకటేశ్వరరావు సందీప్ కవిత ఆదిలక్ష్మి సారిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల నూతన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆదేశాల మేరకు, వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం సూచనలతో నెక్కొండ మండల అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షులుగా మండలంలోని అలంఖానిపేట గ్రామ వాస్తవ్యులు మానుబోతుల వెంకటేష్ ను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేష్ మాట్లాడుతు మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయ దిశగా నడుచుకుంటానని, అంబేద్కర్ గొప్పతనాన్ని నలుమూలల వ్యాపింప జేస్తానని, పేద వారిగా ఉన్న ప్రతి ఒక్క పేద అంబేద్కర్ కుటుంబాలకు ప్రభుత్వ సహాయ సహకారాలను పథకాలను సమానంగా అందే విధంగా సహకరిస్తానని తెలియజేయడం జరిగింది.

# నెక్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక"" కార్యక్రమం




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్దపు నడక అనే కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21 మరియు ది మూమెంట్ ఇండియా ముంబై వారి సహాయ సహకారాలతో గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో దేశ స్థాయిలో జరుగుతు న్నాయి. స్థానిక ఎన్జీవో " శ్రీ ధరణి వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలతో నెక్కొండ మండలం వరంగల్ డిస్ట్రిక్ట్ యందు మానవ అక్రమరవాణా పై నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించడము జరిగినది. సంస్థ అధ్యక్షురాలు కే.శోభరణి ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తూ అక్టోబర్ 19 /10/2024 వ తేదీ స్వేచ్ఛ కోసం నడకనే బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహించడము జరిగింది. ఈ బహుత్తర కార్యక్రమానికి వక్తలు మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగులో అనేకమందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగులో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తాం. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దాన్ని ప్రతి చోటా మరి ఎప్పటికీ రద్దు చేస్తాం ప్రస్తుతం 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది కానీ వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు మరియు విక్రయించబడుతున్నారు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 కారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజల అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహాలు మరియు గృహ ధాన్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారు అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒక్కరు బానిసలుగా ఉన్నారు . బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు చిన్నారులే బలే అవుతున్నారు అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారు గృహంస బలవంతపు వివాహం సైనికత్వం మొదలైన వాటికోసం దోపిడీ చేస్తున్నారు. మానవ క్రమ రవాణా లేని సమాజాన్ని మనం అందరూ చూడాలనుకుంటున్నాం అందరికీ అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తారని ఉమెన్ ట్రాఫి కింగ్ కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098..181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా మీకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రంగారావు పోలీస్ కానిస్టేబుల్ దర్శనం క్రాంతి, ప్రముఖ వైద్యులు ఈదు నూరి రాఘవులు, ఉపాధ్యాయులు ఐలయ్య,లక్ష్మణ్, శ్రీదేవి, వినయ్గారు కోబ్రా మేడం, ఉమాదేవి, పూర్ణిమ,సుధాకర్, డాక్టర్ రాఘవన్ మీడియా సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు కోఆర్డినేటర్ ఇదినూరి రమేష్ జి.సౌజన్య న్. శ్వేత ఏ.గౌతమ్ పాల్గోన్నారు. సంస్థ అధ్యక్షులు కే. శోభరణి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం



**తొలి అక్షరం/పర్వతగిరి,అక్టోబర్ 19:** పర్వతగి మండల కేద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్ -టీచర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ విద్య మరియు దాని సంబంధిత కార్యకలాపాల ప్రయోజనాల కోసం మరియు ఉపకార వేతనాలు, ఉన్నత విద్యాసంస్థలకు మరియు ఉద్యోగ నియామక సంస్థలకు APAAR(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి)ఐడి కార్డును ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని దానికి తల్లిదండ్రులు అంగీకారం తెలపాలని కోరారు... ఈ సమావేశంలో 20 మంది తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక అండ



**తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా దశ దిన కర్మ కు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ, తరగతి మిత్రులు 55,వేల రూపాయలను మృతుడి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి,సూత్రపు శ్రీ వేణి పేర్ల మీద ఎస్,బి, ఐ నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందించడం జరిగింది.. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము, కనకం రాజేష్,బి శ్వేతా,ఎస్ డి తైసిన్, జి రాజు, షేక్ సపీర్,బి మహేష్,ఎల్ రమేష్,రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి హెచ్ నరేష్,బి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఆన్లైన్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

**- అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు నమోదు చేసుకోవాలి**

**- కోర్ర సారయ్య మండల విద్యాశాఖ అధికారి**



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 19:** నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య ప్రకటన విడుదలచేస్తూ..అర్హతకలిగిన ఉపాధ్యాయులందరూ ఎన్నికల కమిషన్ యొక్క వెబ్సైట్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని గత సారీ కంటే అత్యధికంగా ఓటర్లు ఎన్నికల ప్రక్రియలు పాల్గొనాలని నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య తెలియజేశారు.నర్సంపేట పట్టణంలో గల బాలుర పాఠశాలలోని 16 మంది ఉపాధ్యాయుల యొక్క దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారు.ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హై స్కూల్ నుండి జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని గురుకులాలలో కేజీబీవీలలో యూనివర్సిటీలో పనిచేస్తున్న ఈ విద్యాసంస్థలలో గత ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరములు పనిచేసిన ఉపాధ్యాయులు అధ్యాపకులు నమోదు చేసుకోవాలని కోరారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని.. ఆన్లైన్ ఎస్,ఎ కాంటేషన్ రైటింగ్..

**- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ బాబు..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్19:** పోలీస్ ల అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు ఆన్లైన్ ఎస్ ఎ కాంటేషన్ రైటింగ్ నిరహించనున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిర్ర రమేష్ బాబు వెల్లడించారు. అక్టోబర్ 21 సందర్భంగా తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు క్యాటగిరీలలో జరుగుతుందని.మొదటి క్యాటగిరి విభాగంలో 8వ తరగతి నుండి 12 తరగతి (ఇంటర్మీడియట్ )విద్యార్థులకి "జుడీషియస్ యూసేజ్ ఆఫ్ మొబైల్ ఫోన్" అనే అంశం పై రెండవ క్యాటగిరి విభాగంలో డిగ్రీఆపై చదివే విద్యార్థులకు "మై రోల్ అన్ మేకింగ్ తెలంగాణ ఏ డ్రగ్ ఫ్రీ స్టేట్"అంశంపై అన్లైన్ కాంటేషన్ రైటింగ్ నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈనెల 27 వ తేదీ లోగా ఆసక్తికల అభ్యర్థులు ఈలింక్ లో https://forms.gle/iNv6Y5msJjW8W1Uj7 తమ అప్లికేషన్స్ సబ్మిట్ చేసుకోవాలని వివరించారు.



# ప్రాథమిక విద్యే.. విద్యార్థుల భవిష్యత్‌కు ప్రామాణికం..

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య...**






**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 19:**ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్ కు ప్రమాణికంగా నిలువనున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.శని వారం మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతి తీసుకోవాల్సిన చర్యలపై తల్లిదండ్రులు, టీచర్స్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బొల్లం అనిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశంలో భాగంగా తల్లిదండ్రులు విధిగా తప్పని సరి హాజరు కావాలన్నారు. ప్రతి పిల్ల వాని యెడల ఇంటివద్ద తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలనికోరారు.స్కూల్లో వసతులు,విద్యార్థుల పోగ్రెస్ పై చర్చ గోష్టి నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యార్థుల ప్రోగ్రెస్ పరిశీలించారు.విద్యార్థుల తల్లిదండ్రులు చీకటి జగదీష్ గౌడ్ ,దొమ్మాటి భాస్కరాచారి మల్యాల అశోక్, కొల్లూరు లావణ్య ,గుండ బిక్షం ఉపాధ్యాయులు బాతూక బుచ్చిరామయ్య, వెంకటేశ్వర్లు, యాదగిరి, రమేష్,సునీల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 19:** జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మరిపెడ, మహబూబాబాద్, నర్సింహులపేట తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను శనివారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై-ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు.జూలై-ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలో కలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని,మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరిఫాస్ ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండంతో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళ్ళు అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు.లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్ధతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్ధతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.

# బీసీ సంక్షేమ సంఘం ఖానాపురం నూతన మండల కమిటీ నియామకం

**- అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా గండ్రాతి శ్రీనివాస్,బాశెట్టి అశోక్ కుమార్**

**- ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్**

**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 19:** నర్సంపేట నియోజకవర్గం ఖనాపురం మండల బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గండ్రాతి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి అశోక్ లతో పాటు గౌరవ అధ్యక్షునిగా సుంకరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా తూడి కోటేశ్వరరావు,కార్యదర్శిగా తూడి మధు, సహాయ కార్యదర్శిగా చింతకింది శోభన్ లను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల వెనుకబాటు తనానికి కారకులైన అగ్రవర్ణ నాయకుల పెత్తనానికి చరమగీతం పాడాలని అన్నారు. బీసీల ఐక్యతతో పాటు బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మనం కుల వృత్తులుగా వేరైనా మనమంతా ఒక్కటే అనే నినాదంతో ఏకమై ఉద్యమించాలని అన్నారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంలో భాగంగా కోన సాగుతున్న సమగ్రకుల గణన బీసీల రిజర్వేషన్ల పోరాటంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉండాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్,కోడి అశోక్ కుమార్ యాదవ్, నాయకులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, మరి క్రాంతి కుమార్,రాజు,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట విలీనం మాకొద్దు



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 19:** ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేసిన మాదన్న పేట అఖిలపక్ష కమిటీ, నాయకులు మరియు గ్రామస్తులు.నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయొద్దని కోరుతూ మాదన్నపేట అఖిలపక్ష కమిటీ నాయకులు,మరియు గ్రామస్తులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది.గ్రామీణ వాతావరణన్ని.దెబ్బతీసివ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కూలీల ఉపాధిని దెబ్బతీసే విలీన ప్రక్రియను వెంటనే విరమించేల చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు .గ్రామాలలో ప్రజలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నారని , ఇది చాలదన్నట్లు మరింత పన్నుల భారం మోపేందుకు తీసుకున్న ఈ విలీన ప్రక్రియ వెంటనే రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు .లేనిపక్షంలో అఖిలపక్ష కమిటీ ,ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరితో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈరోజు మాదన్నపేట గ్రామంలో అన్ని పార్టీల నాయకులు కూర్చొని అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది . ఈ విలీన ప్రక్రియ రద్దయేంతవరకు ఆందోళనలు ,ఉద్యమాలు ఉదృతం చేయాలని కమిటీ తీర్మానించింది .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య దేశిని సుదర్శన్ , మొలుగూరి చంద్రమౌళి ,అఖిలపక్ష కమిటీ నాయకులు ,దండు రవి ,కేశెట్టి సదానందం కొత్తకొండ రాజమౌళి ,పెసరు సామ్రాజ్యం ,పోలబోయిన నూతన్ కుమార్ ,గంధం రాజు గౌడ్ ,తడి గొప్పుల మల్లేష్ ,అంబటి సత్యనారాయణ రాజు దండు రమేష్,గిరబోయిన రాజేందర్,ఎండి అజీమ్ పాషా,పుట్ట విక్రం,దుడెల శ్రీనివాస్,సొంచుఅఖిల్,తడిగుప్పుల ప్రవీణ్ , ఆకుతోట నవీన్ సురేష్,దండు సతీష్ ఆకుల ప్రశాంత్,ఆకుల వెంకటస్వామి ,పోలబోయిన శ్రీను,ఆగారపు,రాజీవ్ గాంధీ ,మొలుగూరి సురేందర్ , గుర్రంరవి,దొంతరబోయిన.రమేష్ ,కొత్తకొండ. శ్రీకాంత్, హనుమాల ప్రశాంత్ పాల్గొన్నారు

# రైతు భరోసాపై మాట తప్పిన కాంగ్రెస్‌పై నిరసన కార్యక్రమాలు చేయాలీ

**- రైతులకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు..**



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 19:** తెలంగాణలో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది.రైతుభరోసా క్రిందా ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి.నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేం అని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమే అని బి.ఆర్.ఎస్ మాజీ శాసనసభ సభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు అదేవిధంగా గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సార్లు రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాలో జమ చేయడం జరిగింది.పంట కాలం ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి సంవత్సరం రైతుబంధుతో కెసిఆర్ రైతులను ఆదుకున్నారు.కానీ నేడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయడం లేదు.6 గ్యారంటీల పేరుతో,అబద్దాల హామీలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, గెలిచిన ప్రజాప్రతినిధులను రైతులు నిలదీయాలి..రైతు భరోసా పై రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని రైతులకు మరియు టిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

**- మెదక్ డీఈఓ డా. రాధా కిషన్**





**తొలి అక్షరం/పాపన్నపేట, అక్టోబర్ 19:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని మెదక్ డీఈఓ డా. రాధా కిషన్ అన్నారు. శనివారం పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి, కుర్తివాడ పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డి ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంట్లో ప్రశాంతమైన మరియు సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించాలని అన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులను ఎప్పటికి ఇతరులతో పోల్చ వద్దని, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం ఉంటుందని తప్పకుండా ఆ రోజు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుంచే పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను డీఈఓ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కుర్తివాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కుర్తివాడ మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, బాల్ రాజు, లోక్యా, శ్రీనివాస్, కిషన్, భద్రయ్య, భవానీప్రసాద్, డాక్టర్ దేవయ్య, శశికళ, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు స్వప్న ,పాషా మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వనదుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి





**తోలి అక్షరం/పాపన్నపేట, అక్టోబర్ 19:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేన్ రెడ్డి శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ గర్భగుడిలో మాత కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.హరిత హొటల్ ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈసందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద,ఎస్.పి ఉదయ్ కుమార్,అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవో రమాదేవి,ఆలయ ఈఓ చంద్రశేఖర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బచ్చోడు తండాలో పిడుగు పడి .. స్పృహ కోల్పోయిన మహిళ రైతులు







**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 19:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామంలో శనివారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా మహిళా రైతులు పనిచేస్తుండగా పిడుగు పాటుతో తల్లి కూతుర్లు స్పృహ కోల్పోయారు బచ్చోడు తండాలో మిర్చి తోటలో పని చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు రావడంతో కొంతసేపటికే పెద్ద శబ్దాలతో పిడుగుపడి బచ్చోడు తండా కు చెందిన భూక్య. శారద వయసు 35 సంవత్సరాలు. కూతురు భూక్య. దేవి వయసు 19సంవత్సరాలు. ధరావత్ జీజ.50 సంవత్సరాలు అక్కడికక్కడే స్పృహ తప్పి కింద పడిపోయారు గమనించిన గ్రామస్థులు బాధితులకు ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత వైద్య సేవ నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోలుకున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు.

# రాష్టస్థాయి కళా ఉత్సవాల పోటీకి ఎంపికైన కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి

**తొలి అక్షరం/పర్వతగిరి,అక్టోబర్ 19:** బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొంకపాక మండలం పర్వతగిరి విద్యార్థి వల్లందాస్ రిత్విక్ ఇన్స్టుమెంటల్ మ్యూజిక్ విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అల్లం దాస్ బిక్షపతి గారు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని మరియు గైడ్ టీచర్ సిహెచ్ కృష్ణమూర్తిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలలో పాల్గొని అక్కడ కూడా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎల్ లింగమూర్తి వి వెంకట రాం నర్సయ్య డి విశ్వనాథం ఎం రఘు ప్రసాద్, ఎం డి మహబూబ్ బాషా,లలిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు



తొలి అక్షరం/హైదరాబాద్,19: మద్యం ప్రియులకు తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్, బీర్ల ధరలు అమాంతం పెంచేందుకు రంగం సిద్ధం చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీర్లతో పాటు మద్యం బాటిల్ల ధరలను 15 శాతం మేర పెంచేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మద్యం ధరల పెంపు ద్వారా సుమారు 5వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందుకె ళ్తున్నట్లుగా తెలుస్తోంది.20 రూపాయల నుంచి 150 రూపాయల వరకు ధరలు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.తెలంగాణలో బీర్లు సరఫరా చేసే ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను సర్కార్ ప్రతి రెండేళ్లకోసారి పెంచు తూ వస్తోంది. ఇందులో భాగంగానే ఈసారి వివిధ రకాల బ్రాండ్ల మద్యంపై 20 రూపాయల నుంచి 150 రూపాయల వరకు పెంచా లని బ్రూవరీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఇక బ్రూవరీల ప్రపోజల్స్ తో బీర్ల ధరల పెంపుపై త్వర లోనే తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతు న్నట్లుగా సమాచారం మద్యం ధరల పెంపుతో ప్రభుత్వానికి రూ.5వేల కోట్ల ఆదాయం.అయితే, ప్రభుత్వం తీసుకునే నిర్ణయంతో రాష్ట్రంలో లిక్కర్ రేట్లు సుమారు 15శాతం వరకు పెరిగే ఛాన్స్ ఉంది. ఒకవేళ తెలంగాణ సర్కార్ మద్యం రేట్లను 15శాతం మేర పెంచితే ఎక్సైజ్ శాఖకు ప్రస్తుతం వచ్చే ఆదాయం కంటే అదనంగా మరో 5వేల కోట్ల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయా న్ని మరో 5వేల 318 కోట్లకు పెంచాలని ప్రభుత్వ యోచన.. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ధరల పెంపు ప్రక్రియ సాగుతోం దన్న ప్రచారం కూడా సాగుతోంది.తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 2వేల 260 మద్యం దుకాణాలు.తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 2వేల 260 మద్యం దుకాణాలకు 1171 బార్లు కూడా ఉన్నాయి. వీటన్నింటికి 6 బ్రూవరీల నుంచి బీర్లు సరఫరా అవుతున్నాయి. ఇక బ్రూవరీల నుంచి ప్రతి ఏటా 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది. ఇక, ప్రతి ఏడాది దసరా సమ యంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి కూడా 10 రోజుల వ్యవధిలో 11 కోట్లకుపైగా మద్యాన్ని మందుబాబులు లాగించారు. అందులో ముఖ్యంగా 17.59 లక్షల బీర్ల కేసులు అమ్మకాలు జరిగినట్లుగా సమాచారం.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ

- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన
- ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలి
- పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని టీ వర్క్స్ సీఈఓ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

తొలి అక్షరం/పెద్దపల్లి,అక్టోబర్ 20:జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు.పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోపో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ శ్రీను మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో సందర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొలి అక్షరం/తొర్రూరు, అక్టోబర్ 19 : బిపాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకవత్ శ్రీను కుటుంబ కలహాలతో నిన్న పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కీ తరలించగా చికిత్స పొందుతూ దురదృష్ట వశత్తు శనివారంఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మార్చురీ లో ఉన్న భౌతికాయాన్ని, సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ లకవత్ శీను ఆత్మహత్యయత్నానికి పాల్పడం చాలా బాధాకరం అనివిచారణ వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు కారకులు ఎవరు అనే విషయాలు తెలియవలసి ఉందనికారకులు ఎవరైనా ఉపేక్షించేది లేదనిచట్టసంబద్ధమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని తక్షణమే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషార్ జా కు ఫోన్ చేసి జరిగిన సంఘటనపై ఆరా తీసి బాధితులకు న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది.



# పంచాయతీ కార్యదర్శి జాడకడ ఎక్కడ..?

- ఇంత నిర్లక్ష్యమా? - వీధి ఇలా... నడిచేదెలా...?

- అడుసుమయమైన ఆధ్యాత్మిక వీధి



తొలి అక్షరం/నర్సింహులపేట,అక్టోబర్ 19: మండలంలోని రూప్లతండ గ్రామపంచాయతీలో ప్రజలు రాకపోకల తో రద్దీగా ఉండే వీధి లో అడుసు స్వాగతం పలుకుతుంది. రోడ్డుపై లీకేజీలు, వర్షపు నీరు వీధిని బురద మయం చేస్తున్నాయి. అప్పుడప్పుడు ఇండ్లల్లో వాడే నీరు పశువుల పేడతో కలిసి రోడ్డుపై చేరుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలినడకన వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని అంటున్నారు. ఆ వీధిలో సుమారు 50 ఇండ్లకు పైగా ఉంటాయని , వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాలంటే అదే రహదారి అని, ఆ వీధిలో బురద మయంగా రోడ్డు తలపిస్తూ ఉండడంతో నిత్యం రాకపోకలకు రద్దీగా ఉంటుంది. ఈ ఈ క్రమంలో అనేకసార్లు ద్విచక్ర వాహనదారులు జారి పడ్డ సందర్భాలు లేకపోలేదు. నడకహీనంగా మారిన దారిని చూసిన పలువురు అసహ్యించుకుంటున్నారు. వీధి ప్రాధాన్యతను గుర్తించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బురదమయంగా ఉన్న ఆ వీధిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని తండ ప్రజలు కోరారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

- హస్తం అభివృద్ధి హెూరులో కారు నాయకుల బేజారు!
- సీఎం రేవంత్ హయాంలో పాలిటెక్నిక్ కాలేజీకి మహర్దశ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్ 20 : తమది గతంలో బిఆర్ఎస్ లాగా మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్ )లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రూ.28కోట్ల నిధులతో హనుమకొండ జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు జీవో అందజేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జిల్లా ప్రజల పక్షాన, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఎందరో మహానుభావుల, మేధావులకు విద్య వేదిక హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజ్ అని, నాడు నెహ్రు ఆధ్వర్యంలో భవన నిర్మాణం జరుగగా ప్రస్తుతం తన చేతుల మీదుగా అమలు చేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రభుత్వం దృష్టికి పాలిటెక్నిక్ కళాశాల గురించే మొట్ట మొదలు తీసుకుని వెళ్లానని చెప్పారు. ప్రజా ప్రభుత్వం గారడి ప్రభుత్వం కాదని, చెప్పిన ప్రతి వాగ్దానాన్ని చేసి చూపిస్తుందని మరోమారు నిరూపించుకున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళు తున్నామని, నూతన భవన నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కేటీఆర్ కీ పిచ్చి పట్టి, అధికారం లేకపోయే సరికి ఆగం ఆగం అయితున్నాడని, మురికి తీసి మూసీని పునర్జీవం చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే ప్రజలను తప్పు ద్రవ పట్టిస్తున్నారని, 10 ఏళ్ల వారు అవినీతితో ఏర్పాటు చేసుకున్న ఫామ్ హౌస్ లు బంగ్లాలు కూలిపోతాయని, మూసి ప్రక్షాళన పునర్జీ వన ప్రక్రియకు అడ్డు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి కోసం పాటు పడుతుంటే యూ ట్యూబ్ ఛానెల్స్ లతో ప్రతిపక్షాలు పబ్బం గడుపుతున్నాయన్నారు.అభివృద్ధి పనులు మేం చేస్తూ వెళు తున్న క్రమంలో బిజెపి,బిఆర్ఎస్ మాదంటే మాదని కొట్టుకు చస్తున్నాయని, గత 10ఏళ్ళు కేంద్రంలో రాష్ట్రంలో మీరే ఉన్నారు కదా అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. సుదీర్ఘకాలిక సమస్యలను ఒకటి తర్వాత ఒకటి పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామని, ఇప్పటికైనా దిగజారుడు మాటలు, దిగజారే రాజకీయ ప్రవర్తనని మార్చుకుని ప్రతిపక్షాలు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పరేటర్ పోతుల శ్రీమాన్, పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఈవి శ్రీనివాసరావు, మేకల అక్షయ్ కుమార్, శ్రీవిద్య,కుమ్మరి వేణు, బానోతు వెంకన్న, రవి తేజ,కుమార్, దయాకర్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

తొలి అక్షరం/కరీంనగర్, అక్టోబర్ 19: కరీంనగర్ నగరంలో గత ప్రభుత్వ సమయంలో పట్టణ ప్రగతి కార్యక్రమం మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల నుండి సమీకృత కూరగాయల మార్కెట్లను నిర్మించుటకు నిధులు మంజూరు చేయబడినవి. గత ప్రభుత్వ పాలనలో ప్రారంభించబడి పూర్తి కావస్తున్న దశలో నూతన ప్రభుత్వం ఏర్పడినది.వాటికి చెల్లించవలసిన చెల్లింపులు జాప్యం వలన పనులు నిలిచిపోయినవి. అట్టి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు పొందుటకు జిల్లా కలెక్టర్ ని శాసనసభ్యులు గంగుల కమలాకర్ కోరినారు. వెంటనే తగు చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని తెలిపినారు. మరియు కరీంనగర్లో ప్రతిష్టాత్మకంగా అత్యంత ఆధునిక కళాభవనం నిర్మించడానికి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ ప్రాంగణంలో అమృత వర్షిని సాంస్కృతిక కళా భవనం నిర్మించుటకు ముఖ్యమంత్రి హామీనిధుల నుండి మరియు పట్టణ ప్రగతి నిధుల నుండి మంజూరు కాబడి పనులు ప్రారంభించబడినవి.కానీ పూర్తి కావస్తున్న దశలో నిధులు లేని కారణంగా అట్టి పనిని కూడా అధికారులు ఆపివేసినారు. కావున అట్టి పనిని కూడా వెంటనే ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనుటకు కోరినారు. కొత్తపల్లి మున్సిపల్ పరిధిలో గత మూడు దశాబ్దాల క్రితం ఎస్సీ మరియు బీసీ నిరుపేద కుటుంబాలకు సర్వే నంబర్ (272) ప్రభుత్వ భూమిలో ఇంటి పట్టాలు ఇవ్వడం అయినది. కానీ ఇప్పటివరకు ఆ కుటుంబాలు పట్టి స్థలాలలో నిర్మాణాలు చేపట్టబడలేదు. కావున వెంటనే ఇట్టి విషయమై అనిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణాలకు అనుమతించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని శాసనసభ్యులు కోరినారు.

# పిడుగుపాటు గురైన వారిని పరిమర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్



తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 19: తిరుమలాయ పాలెం మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామానికి చెందిన రైతులు భూక్య శారద, భూక్య దేవి తల్లి కూతుర్లకు ధరావత్ జీజా ధరావత్ సరోజా పిడుగుపాటుకు గురయ్యారు. బచ్చోడు తండా గ్రామానికి చెందిన వీరు తమ వ్యవసాయ పనుల నిమి త్తం తన మిర్చి పంట లో కలుపు మొక్కలు తిస్థుండగా ఆకస్మా త్తుగా పిడుగు పడటంతో స్రృహ కోల్పోయిన వారికి స్థాని కులు హఠాత్తుగా ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించారు. ప్రస్తుతం తల్లీ శారద కూతురు దేవి పరిస్థితి నిలకడగా ఉంది జీజా పరిస్థితి కొద్దిగా నిమ్మలంగా స్పృహలోకి వచ్చారు. ఈ సమాచారం తెలు సుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ సురేష్ సం ఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి ఇట్టి పరిస్థితిని జిల్లా కాంగ్రెస్నాయకులురామసహయంనరేష్రెడ్డి దృష్టికీ తీసుకెళ్లారు.

# జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ జెడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి విద్యార్థికి బహుమతి



తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 19: మహబూబాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో జెడ్పి హెచ్ ఎస్ దంతాలపల్లి విద్యార్థిని బి . జోత్స్న, పదవ తరగతి , గైడ్ టీచర్ ఆర్ వేణుగోపాల్ సహకార ంతో జిల్లాస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి వేణుమాధవ్ రెడ్డి విద్యార్థిని,గైడ్ టీచర్ ను అభినందించడం జరిగింది. స్టాఫ్ సెక్రటరీటి సురేందర్ గుప్తా,స్కూల్ ఇంచార్జ్ , శ్రీదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# పిడుగుపాటుకు గురైన భూక్యా శారదాను పరిమర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివారామకృష్ణ



తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 19: మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామానికి చెందిన రైతులు భూక్య శారద భూక్య దేవి తల్లి కూతుర్లకు ధరావత్ జీజా ధరావత్ సరోజా పిడుగుపాటుకు గురయ్యారు. శారద పరిస్థితి విషమిం చడంతో ప్రభుత్వ హాస్పిటల్ నుండి కిమ్స్ ఆసుపత్రిలో చేర్పిం చారు. ఈ సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ జీల్లా నాయకులు చావా శివారామకృష్ణ శారద పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వారీ వెంట యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్, బాదితుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

# నాపాక ఏకశిల శ్రీ సర్వతోభద్ర దేవాలయమును సందర్శించిన రాష్ట్ర టూరిజం అధికారులు, ఎమ్మెల్యే గండ్ర

తొలి అక్షరం/చిట్యాల, అక్టోబర్19: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో నైన్ పాక గ్రామంలో.నాపాక ఏకశీల శ్రీ సర్వతోభద్ర దేవాలయం ప్రాంతాలను రాష్ట్ర టూరిజం అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.నియోజకవర్గంలోని చిట్యాల మండలం నైన్ పాక ఏకశిల శ్రీ సర్వతోభద్ర దేవాలయాన్ని రాష్ట్ర టూరిజం సీఈ వెంకటరమణ, జీఎం(ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి, డీఈ ధన్ రాజ్, కన్సల్టెంట్ కిషోర్ ఆయా మండలాల ఎమ్మా ర్వోలు, ఎంపీడీవో, ఫారెస్ట్, ఎండోమెంట్ ఇతర శాఖల అధికా రులతో కలిసి పర్యటించారు. నాపాక అభివృద్ధి కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టూరిజం మంత్రి జూపల్లి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.



## ప్రీ ఇండిపెండెన్స్ స్టోరీగా ఫౌజీ




ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నాడు. అందుకే ఈ టైటిల్ పెడితే బాగుంటుందని చిత్రబృందం భావిస్తోందట. ప్రస్తుతానికి ఇదే ఈ సినిమా వర్కింగ్ టైటిల్. దీనికంటే మంచి టైటిల్ ఆలోచన వస్తే.. దాన్నే ఫిక్స్ చేస్తారట. లేదా 'ఫౌజీ' టైటిల్‌నే ఖరారు చేస్తారట. 1947 కంటే ముందు సాగే కథ ఇది. ప్రభాస్ బ్రిటీష్ సైన్యంలో ఓ సోల్జర్‌గా కనిపించనున్నాడు. అయితే ఇప్పటికే వరుసగా మూడు, నాలుగు సినిమాల షూటింగ్స్ తో ప్రభాస్ బిజీబిజీగా గడుపుతున్నారు. మరోవైపు ఫౌజి సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవడంతో ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ అందింది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఆ ట్రీట్ రివీల్ చేయబోతున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్', 'ఫౌజి', 'సలార్ 2', 'కల్కి 2', 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. మొదటగా వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానున్న మారుతీ చిత్రం 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నాడు. ఈ క్రమంలోనే మొదలుపెట్టిన హను రాఘవపూడి 'ఫౌజి' సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. అయితే ప్రస్తుతం ప్రభాస్ డేట్స్ లేకపోవడంతో డైరెక్టర్ మొదటి షెడ్యూల్‌లో ఇతర సీన్స్ చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ నెల 23న బర్త్ డే అనంతరం ప్రభాస్ ఫౌజి షూటింగ్‌లోకి ఎంటర్ కానున్నడని సమాచారం. అలాగే 2, 3 వారాలు ఫౌజి సినిమాకే కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోవైపు ప్రభాస్ అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న కొత్త సినిమాల అప్‌డేట్‌లతోపాటు ఆయన గత చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించడానికి మేకర్స్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ నటించిన అరడజనకు పైగా సినిమాలు రీ రిలీజ్ చేయను న్నారు. మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, ఛత్రపతి, ఈశ్వర్, రెబల్, సలార్ చిత్రాలు రిలీజ్ కానున్నాయి.

## రజనీ సార్ సూచనను పట్టించుకోలే..

**- మనసులో మాట బయటపెట్టిన రాహుల్ సిప్లిగంజ్**

'నాటునాటు'తో ఆస్కార్ స్టేజ్‌పై ప్రదర్శన ఇచ్చి.. ఎంతోమంది అభిమానాన్ని చొరగొన్న తెలుగు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తాజాగా ఆయన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో పలు విశేషాలు పంచుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్‌తో దిగిన ఓ ఫొటో వైరల్‌గా మారడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితంలో తాను చేసిన తప్పు అదేనని.. అందుకు ఎంతో బాధపడుతున్నానని చెప్పారు.'రంగమార్తాండ' సినిమా షూట్ వల్ల ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణతో నాకు అనుబంధం ఏర్పడింది. ఆ సినిమా షూట్‌లో ఉన్నప్పుడు.. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని అని ప్రకాశ్‌రాజ్‌కు తెలిసింది. దాంతో ఆయన నన్ను పిలిచి.. రేపు తాను రజనీకాంత్ సినిమా షూట్‌కు వెళ్తున్నట్లు చెప్పారు. నన్ను కూడా రమ్మన్నారు. అలా, 'అన్నాత్తే' షూట్‌కు వెళ్లా. రజనీ సర్‌కు నన్ను పరిచయం చేశారు. వెంటనే కాళ్లకు నమస్కారం చేశా. అయితే అప్పుడు ఆయన మూవీ కాస్ట్యూమ్స్ (సినిమాలో కనిపించే లుక్)తో ఉన్నారు. నా ఇష్టాన్ని గమనించి ఫొటో దిగారు. సినిమాకు సంబంధించి తన లుక్ ఇంకా రిలీజ్ చేయలేదని.. కాబట్టి, సినిమా రిలీజ్ అయ్యే వరకూ ఆ ఫొటో ఎక్కడా షేర్ చేయొద్దని చెప్పారు. దాదాపు 10 రోజులు గడిచిపోయాయి. ఆనందం తట్టుకోలేక ఒకరోజు దాన్ని సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేశా. అది కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. హీరో లుక్ బయటకు రావడంతో నిర్మాణ సంస్థ కంగారు పడింది. నాకు తెలిసి జీవితంలో నేను చేసిన పెద్ద తప్పు అదే.





ఒక అభిమానిగా ఇప్పటికీ బాధపడుతుంటా. ఆ తర్వాత దానిని డిలీట్ కూడా చేసేశా' అని రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. కథానాయికల్లో దీపికా పదుకొణె అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. 'ఆస్కార్' వేదిక మీద ఆమె తమని పరిచయం చేసినప్పుడు.. తాను ఎంతో ఆనందించానని అన్నారు.

## మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్

**- అమరన్ మూవీలో శివ కార్తికేయన్, సాయపల్లవి జంట**

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్' రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా చెన్నై వేదికగా దీని ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవిని శివకార్తికేయన్ ప్రశంసించారు.'మేజర్ ముకుంద్ వరదరాజన్ గురించి మొదట వార్తల్లో విన్నా. రాజ్ కుమార్ ఈ కథను వివరించినప్పుడు భావోద్వేగానికి గురయ్యా. ముకుంద్ గొప్ప లీడర్. కశ్మీర్‌లో 100రోజుల పాటు యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాం. రాత్రిపూట కావడంతో చలి ఎక్కువగా ఉండేది. ఈ చిత్రం క్లైమాక్స్ అందరినీ కంటతడి పెట్టిస్తుంది. ముకుంద్ అందమైన జీవితాన్ని, ఆయన కుటుంబాన్ని అందరూ గౌరవించేలా దీన్ని తీర్చిదిద్దాం. ఈ సినిమా కోసం ఆయన కుటుంబాన్ని సంప్రదించినప్పుడు తమిళ హీరోతోనే తీయాలని వాళ్లు కోరారు. ముకుంద్‌కు తమిళ పరిశ్రమ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. నేను ఓ టీవీ ఛానల్‌లో వర్క్ చేస్తున్నప్పుడు సాయిపల్లవిని మొదటిసారి కలిశాను. నేను వ్యాఖ్యతగా వ్యవహరించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఇండస్ట్రీలో ఆమె పేరే ఒక బ్రాండ్. 'ప్రేమమ్'లో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయా. ఫోన్ చేసి ప్రశంసించా. ఆమె వెంటనే 'థ్యాంక్యూ అన్నా' అని చెప్పింది. నన్ను అన్నా అని పిలిచినందుకు అప్పుడు చాలా ఫీలయ్యాను. ఆమె గొప్ప



నటి' అని అన్నారు. 'ఈ సినిమా దేశమంతా గర్వపడుతుంది. ఇటీవల కమల్‌హాసన్ ఈ చిత్రం చూసి భావోద్వేగానికి గురయ్యారు. టిష్యూలు దగ్గర పెట్టుకొని దీన్ని చూశారు' అని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. మణిరత్నం మాట్లాడుతూ..'ముకుంద్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి అందరూ తెలుసుకోవాలి. నేను సాయి పల్లవికి పెద్ద అభిమానిని. భవిష్యత్తులో ఆమెతో కలిసి వర్క్ చేయాలని కోరుకుంటున్నా' అని చెప్పారు. శివకార్తికేయన్ ఈ సినిమాకు సరైన ఎంపికని సాయి పల్లవి అన్నారు.

## కాస్ట్ కౌచింగ్ అంతా దుష్ప్రచారమే...

**- తెలుగు పరిశ్రమపై అనన్య నాగళ్ల**

అచ్చు తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పిరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్ట్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్పు అని ఆనన్య సమాధాన మిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుంగా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.




## బాలకృష్ణ అన్‌స్టాపబుల్-4 రెడీ



**- తొలుత బన్నీతో అనుకుని షూటింగ్ పార్ట్ పూర్తి**

**- తాజాగా బాబు, పవన్‌తో ఉంటుందని ప్రచారం**

నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఓటీటీ షో 'అన్‌స్టాపబుల్' సీజన్ 4' స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. దీపావళి పండగని పురస్కరించుకొని తొలి ఎపిసోడ్ రిలీజ్ చేసేందుకు ప్రయ్నత్నాలు జరుగుతున్నాయి. అయితే అన్ స్టాపబుల్ 4 ఫస్ట్ ఎపిసోడ్‌కు అల్లు అర్జున్ గెస్ట్‌గా రానున్నట్లు వార్తలు వచ్చాయి. పుష్ప 2 మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో పుష్ప టీమ్ గెస్ట్ లుగా రానున్నారు. అయితే ఈ ఎపిసోడ్ షూట్ ఇప్పటికే పూర్తయినట్లు సమాచారం. కాగా పుష్ప మూవీ డిసెంబర్‌లో రిలీజ్ కానుండటంతో ఈ ఎపిసోడ్‌ని మూవీ రిలీజ్ టైమ్‌లో విడుదల చేద్దామని ప్లాన్ చేశారట. దీంతో ఫస్ట్ ఎపిసోడ్ కోసం ఇద్దరు ప్రభుత్వాధినేతలను పిలుస్తున్నట్లు సమాచారం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ షోకి మరోసారి గెస్ట్‌గా రానున్నట్లు సమాచారం. అలాగే ఈ ఎపిసోడ్‌నే తొలి ఎపిసోడ్‌గా దీపావళి కానుకగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తుం దట ఆహా. అయితే చంద్రబాబు నాయుడితో పాటు ఈ ఎపిసోడ్‌లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న అఫిషియల్‌గా ఎలాంటి సమాచారం లేదు. కాగా సోషల్ మీడియా వేదికగా బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్‌గా నడుస్తున్న గొడవలకి ఈ షో ఏమైనా ఫుల్ స్టాప్ పెడుతుందా చూడాలి.